

దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు నిర్మాత: డి.రామానాయుడు

నటీనటులు

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, చంద్రమోహన్, రంగనాథ్, రాజబాబు, ధూళిపాళ,
సత్యేంద్రకుమార్, రవికుమార్, కె. వి. చలం, కె. కె. శర్మ, యమ్. వి. రమణ,
మాస్టర్ రాము, మరియు సుబ్బరామిరెడ్డి.

కళాభినేత్రి వాణిశ్రీ, కాంచన, జయసుధ, శాంతకుమారి, సూర్యకాంతం, రమాప్రభ,
గిరిజ, హేమలత, అన్నపూర్ణ, మమత, కల్పన, వై. విజయ,
రాధాకుమారి, కల్పనారాయ్, బేబీ రోహిణి.

అతిథి నటులు :

సత్యనారాయణ, గుమ్మడి, అల్లు రామలింగయ్య, కృష్ణకుమారి, రాజశ్రీ.

*

నిర్మాత :
డి. రామానాయుడు

దర్శకత్వం :
కె. యస్. ప్రకాశరావు

పాటల పుస్తకం వెల : 20 పైసలు

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-520004

కథా సంగ్రహం

వనితా విహార్‌లో ఉద్యోగం కొరకు పోతున్న జయంతికి ఆ ఊరిలో జిల్లా పెద్దమనిషి అనబడే రాజశేఖరం దారిలో తారసిల్లాడు. జయంతి పోలికలు ఉన్న గీత అనే అమ్మాయిని రాజశేఖరం ప్రేమించి పెళ్ళి చేసుకోవాలనుకుంటే ఏదో జబ్బుచేసి గీత కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయింది.

"అరె! ఈమె ఎవరు?" అని రాజా చూస్తే,

"అరె! వీడెవడు?" అని జయంతికి తిక్క లేచింది.

తరువాత అన్నీ తగూలే వాళ్ళిద్దరి మధ్య।

విధి విన్యాసం।

జయంతికి వనితా విహార్‌లో ఉద్యోగం పోవడం,

రాజశేఖరం దగ్గర సెక్రటరీగ చేరటం.

రాజశేఖరం చుట్టూ పెద్ద పెద్ద మగాళ్ళు వాళ్ళ తాలూకూ ఆడవాళ్ళు రాసుకుంటూ పూసుకుంటూ తిరుగుతూంటే జయంతికి ఒళ్ళుమంట....అంటే అసూయ కూడా కావచ్చు – అంటే అది ప్రేమకు చిహ్నం కావచ్చు కూడ।

ఇద్దరూ మేనత్త మేనమామల పిల్లలు. అది వాళ్ళకు ముందు తెలియదు – తెలిసిన తరువాత కూడ దాచుకుంటారు యిద్దరూను. తెలియవలసింది పెరగవలసింది బంధుత్వంకాదు, అనుబంధం అని అనుకున్నారు. ఎంత అనుకున్నా యిద్దరూ దాగుడు మూతల్లోనే దగ్గరవుతుంటారు.

విధి విన్యాసం।

రాజశేఖరం భాగస్తుడొకడు తన తాలూకు ప్రమీల అనే అమ్మాయిని రాజశేఖరానికి యిచ్చి పెళ్ళి చెయ్యాలనుకుంటుంటే జయంతి మధ్యలో అడ్డుఅయింది. అతను వెంటనే కథను తల్లక్రిందులు చేశాడు.

రాజశేఖరాన్నుంచి జయంతిని పూర్తిగ దూరం చేశాడు

ఇప్పుడు జయంతి ఒక పెద్ద తుఫానులోకి విసరి వేయబడింది.

ఒక దుర్మార్గుడు జయంతి బ్రతుకు నాశనం చెయ్యబోతే ప్రసాదు అనే ఒక సన్మార్గుడు ఆమెను కాపాడాడు. ప్రసాద్ మంచి తనానికి ఔదార్యానికి తలవొగ్గి అతన్ని పెళ్ళి చేసుకోడానికి ఒప్పుకుంది జయంతి....

ఆ తరువాత కథ ఎంత చిత్రంగా నడుస్తుందో తెరమీద చూడండి।

పాటలు

పాట నెం. 1

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : సుశీల, రామకృష్ణ

ఆమె : మొరటోడు నా మొగుడు
మోజుపడి తెచ్చాడు
మువ్వన్నె జరీ చీర ఇన్నాళ్ళకు

అతడు : జగమొండి నా పెళ్లాం
మువ్వన్నె చీరకట్టి
ముద్దొస్తు ఉన్నది నా కళ్ళకి
డడడడడా—డడడడా

అతడు : తెచ్చానే మల్లెదండ
తురిమానే జడనిండా
చూచుకోవె నా వలపు వాడకుండా

ఆమె : నా మనసు నిండు కుండ
అది ఉంటుంది తొణక్కుండ
నీ వలపే దానికి అండదండ ॥డడడ॥

ఆమె : నిగనిగల నీ కళ్ళు నిలువెత్తు అద్దాలు
నిలబడి చూచుకుంటా సందాలు

అతడు : విల్లంటి కనుబొమ్మలు విసరేను బాణాలు
విరిగిపోవునేమో ఈ అద్దాలు ॥మొర॥

అతడు : తమలపాకు పాదాలు
తాళలేవే కడియాలు
దిద్దుతానే ముద్దులతో పారాణులు

ఆమె : నీ ముద్దులే మువ్వలు
ఆ మోతలు నా నవ్వులు
అహ పారాణికి వస్తాయి ప్రాణాలు ॥మొర॥

పాట నెం. 2

రచన :	పాడినవారు
ఆచార్య ఆత్రేయ	ఎస్. పి. బాలసుబ్రమణ్యం, సుశీల

ఇద్దరు : చాటు మాటు సరసంలో ఘాటు ఉన్నది
మాటైన ప్రేమకు ఆటుపోటులున్నవి
ఆటుపోట్లకది జడవనన్నది
అందుకే మనమిలా కలుసుకున్నది

ఆమె : పరువూ గిరువూ పగ్గాలన్నీ తెగతెంచేసి
పైలా పచ్చీస్ పదహారేళ్ళను కలబోసేసి

అతడు : పగలూ రేయీ తీసే పరుగును నిలవేసేసి
పరువాన్నంతా జాగ్రత్తకుందాం పగబట్టేసి ॥చాటు॥

ఆమె : చాకులాంటి యవ్వనాన్ని మొక్కబోసీకు
సాకులెన్ని చెప్పుకున్నా వాడిరాబోదు

అతడు : ఆకు చాటు పువ్వల్లే అణిగి ఉండకు
నీకు నేను నాకు నువ్వని నిలబడి చూడు ॥చాటు॥

పాట నెం. 3

రచన:
ఆచార్య ఆత్రేయ

పాడినవారు:
రామకృష్ణ

నా పక్కన చోటున్నది ఒక్కరికే
ఆ ఒక్కరు ఎవరన్నది నీకెరుకే
నువ్వే.... అది నువ్వే నువ్వే నువ్వే ॥నా పక్కన॥

చరణం: కాళిదాసు కంటబడిన కన్నెపిల్లవు
కాలమంత ఒంటరిగా ఉండలేవు
పొసనే చూడనట్టి వన్నె పువ్వువు
ఆశలన్ని గుండెలో అణుచుకోకు ॥నా పక్కన॥

చరణం: పెదవిమీద పేరు వ్రాసి పెట్టలేదు
అమృతానికి ఎన్నడూ అంటులేదు
కోరికలకు కన్నెతనం జారిపోదు
కౌగిలిలో వెచ్చదనం ఒదులుకోకు ॥నా పక్కన॥

చరణం: కడిగిన ముత్యమా — రాపడని వజ్రమా
మొగలి పువ్వులా నీవు ముడుచుకోకుమా
పొగరు నీ సొగసును పొగుడుతున్నది
వగరైన ఒక్క నీకు నగవంటిది

పాట నెం. 4

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : సుశీల, రామకృష్ణ

అతడు : ఎవరు ?

ఆమె : నేనే ....

అతడు : ఏమిటి .... ?

ఆమె : ఏం లేదు ఊరెక్కనే

అతడు : ఊర్కె కాదు .... ప్ప ....
ఇప్పుడు చెప్పు

ఆమె : పెదవి విప్పలేను
మనసు చెప్పలేను

అతడు : ఏం .... ?

ఆమె : పెదవికి ఊహలు లేనే లేవు
మనసుకు మాటలు రావు ॥పెదవి॥

అతడు : కౌగిలింతలో

ఆమె : నలిగిపోతున్నా

అతడు : కళ్ళు మూతపడి

ఆమె : తేలి పోతున్నా

అతడు : ఎక్కడికి .... ?

ఆమె : ఎన్నడు చూడని స్వర్గాని

అతడు : అక్కడ దొరికే అమృతానికి

ఆమె : ఆ పైన .... ॥పెదవి॥

ఆమె : అబ్బ ....

అతడు : ఏం ... ?

ఆమె : ముద్దు ముద్దుకు

అతడు : కరిగి పోతున్నా

ఆమె : మోహ వాహినిలో

అతడు : కాసి పోతున్నా

ఆమె : ఎక్కడికి ....?

అతడు : నాలో ఇమిడిన నీలోనికి

ఆమె : నీలో పెరిగే నాలోనికి

అతడు : ఆ పైన.... ॥పెదవి॥

పాట నెం 4

రచన : పాడినవారు :

ఆచార్య ఆత్రేయ సుశీల, రామకృష్ణ. కోరస్

పిల్లలు : ఆకాశమంత పందిరి వేసి
భూదేవంత పీట వేసి
చిట్టి పొట్టి బొమ్మలపెళ్ళి చేద్దాం రారండి
తీయని లడ్లూ పాయసాలు తిందాం రారండి

ఆమె : చిట్టి పొట్టి బొమ్మలేనని భ్రమలో పడకండి
చేసేద్దాము వాళ్ళకు పెళ్ళని తొందర పడకండి

పిల్లలు : ఏం? బొమ్మలేగా ....?

ఆమె : మట్టి బొమ్మలని అనుకుందామా
మనసులున్నవి యిద్దరికీ
గాజుబొమ్మలని అనుకోలేము
కనపడవు ఆ మనసులు పైకి

అతడు : ఒకరికి పొగరు ఒకరికి బిగువు
ఒద్దిక కుదిరే దెన్నటికి ॥ఆకాశ॥

పిల్లలు : చిట్టి చిట్టి మా అబ్బాయి కృష్ణుడేనమ్మా
పొట్టి పొట్టి మీ అమ్మాయి రుక్మిణేనమ్మా

ఆమె : కాదమ్మా కానే కాదు
రుక్మిణి ఎంతో గడుసరిది
తన వలపును అతనికి తెలిపినది
ఆ వలచిన వానిని పొందినది

అతడు : చిన్నతనాన బొమ్మల పెళ్ళి చేస్తారు
పెరిగి తామే పెళ్ళిబొమ్మలై పోతారు
ఆటకాదు పెళ్ళంటే – బొమ్మా కాదు మనిషంటే
।ఆకాశ।

పిల్లలు : చిట్టి పొట్టి కథనే నువ్వు మార్చేస్తున్నావు
చెప్పవమ్మా ఎక్కడ నువ్వు చదివావీ కథను

ఆమె : మనిషి మనిషికి ఒక కథ ఉంటుందమ్మా
బ్రతుకును మించిన కథ ఏమున్నది ?
చదువులు ఎందుకు దానికి

అతడు : మనసును చదివే మనసుంటే
కథ మలుపు తిరగదా ఎన్నిటికి

ఆమె : తీరిన కథను తిరగ వ్రాసితే
తియ్యగ ఉండదు ఎవ్వరికీ ॥ఆకాశ॥

పాట నెం. 6

రచన : ఆచార్య ఆత్రేయ

పాడినవారు : రామకృష్ణ

మనసులేని బ్రతుకొక నరకం
మరువలేని మనసొక నరకం
మనిషికెక్కడ ఉన్నది స్వర్గం
మరణమేనా దానికి మార్గం ॥మనసు॥

చరణం : మనసనేది ఒకరికొకరు ఇచ్చినపుడే తెలిసేది
దాచుకుంటే ఎవరికీ అది దక్కకుండా పోతుంది
ప్రేమనేది నీకు నీవే పెంచుకుంటే పెరిగేది
పంచుకునే ఒకమనసుంటేనే బంధమై అది నిలిచేది
॥మనసు॥

చరణం : మరువలేనిది మాసిపోదు
మాసిపోనిది మరలి రాదు
రాని దానికై కన్నీళ్ళు
రాతి బొమ్మకు నైవేద్యాలు ॥మనసు॥

చరణం : తరుముకొచ్చే జ్ఞాపకాలు ఎదను గుచ్చే గులాబి ముళ్ళు
గురుతుతెచ్చే అందాలు కూలిపోయిన శిల్పాలు
కన్ను నీదని వేలు నీదని పొడుచుకుంటే రాదా రక్తం
రక్తమెంతగ ధారపోసినా దొరుకుతుందా మళ్ళీ హృదయం
॥మనసు॥

*

సాంకేతిక నిపుణులు

కథ		యద్దనపూడి సులోచనారాణి
మాటలు పాటలు		ఆచార్య ఆత్రేయ
సంగీతం	:	కె. వి. మహాదేవన్
సహాయకుడు	:	పుహళేంది
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	:	విన్సెంట్
కళ	:	జి. వి. సుబ్బారావు
మేకప్		కె. ఎన్. చౌదరి పోతరాజు
దుస్తులు	:	యం. కృష్ణారావు
నృత్యం	:	సలీమ్
చీఫ్ ఎడిటర్	:	మార్తాండ్
స్టంట్	:	మాధవన్
స్టిల్స్	:	సారధి
పబ్లిసిటీ	:	ఈశ్వర్
ప్రెస్ పబ్లిసిటీ	:	ఎన్. వి. కె. ఆర్
ప్రొసెసింగ్	:	జెమినీ కలర్ లేబొరేటరీ

ప్రెస్ రిలేషన్స్	:	శ్రీనివాస్
ప్రొడక్షన్ మేనేజర్స్	:	యం. వి. రమణ యస్. భావన్నారాయణ ఆరావముదన్
ప్రొడక్షన్ కంట్రోలర్	:	ఎన్. మొహియుద్దీన్
కెమెరామెన్	:	కె. యస్. ప్రకాష్
ఎడిటింగ్	:	నరసింహారావు
సాంగ్స్ రికార్డింగ్ & రీ రికార్డింగ్		స్వామినాధన్ (విజయా గార్డెన్స్)
డైరెక్టర్ ఆఫ్ ఆడియోగ్రఫీ		పి. కృష్ణరాజు
అసోసియేట్ డైరెక్టర్స్		జి. రామమోహనరావు వి. సత్యనారాయణరెడ్డి
స్టూడియో	:	అన్నపూర్ణ స్టూడియోస్ (హైదరాబాద్)
ఆఫీస్ ఇన్‌ఛార్జి	:	కోదండరామన్ సుబ్రహ్మణ్యం

సహాయకులు

కెమెరా : నవకాంత్, జయనన్,
రవీంద్రబాబు

ఎడిటింగ్ : సాంబశివరావు

డైరెక్షన్ : జి. రాజేంద్రప్రసాద్

కళ : సూర్యనారాయణ

మేకప్ : సుబ్రహ్మణ్యం, దాసు

దుస్తులు : సత్యనారాయణ, హరి,
శ్రీనివాస్, నారాయణ

ప్రొడక్షన్ : అప్పారావు, పొన్నుస్వామి,
కృష్ణ, పెరియస్వామి, శంకర్,
ఆర్ముగం

ట్రాన్స్‌పోర్ట్ : రమణయ్య, కుమరన్,
కృష్ణ, పార్థసారధి

జూనియర్ ఆర్టిస్టు ఏజంట్స్ } బుచ్చేశ్వరరావు
సూర్యనారాయణ

డిస్ట్రిబ్యూటర్లు :


కోస్తా జిల్లాలు : నవయుగ

తెలంగాణా : విజయ సురేష్ పిక్చర్స్

రాయలసీమ : చక్రవర్తి పిక్చర్స్ (చిత్తూరు)

ఒరిస్సా : శ్రీ వెంకటలక్ష్మి పిక్చర్స్

బెంగుళూరు : గోకుల్ కంబైన్స్


సురేష్ మూవీస్
సెక్రటరీ
ఈస్ట్మన్ కలర్
నిర్మాత: డి.రామానాయుడు
దర్శకత్వం: కె.యస్.ప్రకాశరావు సంగీతం: కె.వి.మహదేవన్ కెమెరా: విన్సెంట్
మాటలు-పాటలు: ఆచార్య ఆత్రేయ ఆంధ్ర: నవయుగ